# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 10 ఆగస్టు 2025 పేజీలు : 10




## ఎచ్ఎంఎస్ యూనియన్ అధ్యక్షురాలిగా కల్వకుంట్ల కవిత...?

నేడు ఎచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమ్మద్ తో బేటీ

కోల్ బెల్ట్ జిల్లాల్లో , సింగరేణిలో రాజకీయంగా పాగా వేయడానికి స్కెచ్


వార్త 2లో




## ఆదివాసి హక్కులను కాలరాస్తే ఊరుకోం


వార్త 4లో




## ఘరానా మోసాలు..

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కొన్ని వాంకిడి, ఇతర మండలాల్లో పత్తి పంటలో నకిలీ విత్తనాలు విత్తుకుని మొలకెత్తిన అనంతరం వాటి ఆకారం మంచి పత్తి చెట్లలా కాకుండా విచిత్రంగా చెడిపోయిన ఆకులు ముడతలుగా, వివిధ రకాల ఆకారాలతో చెట్లు ఎదగకుండా ఉండిపోవడంతో జిల్లాలోని మండలాల్లో ఈ సమస్య రైతులని తెగ ఇబ్బంది పెడుతోంది.


5


# మీకు నేనున్నా...

### అధికారులకు చెబుతా పనులు చేయిస్తా కూలిన వంతెన ను పరిశీలన: ఎమ్మెల్యే

ఆసిఫాబాద్: ఆగస్టు 09 (ప్రజాజ్యోతి)

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా మీకు నేనున్నా అధికారులకు చెబుతా పనులు చేయిస్తానని ఎమ్మెల్యే కోవాలక్ష్మీ తెలిపారు. శనివారం కూలిపోయిన మాలన్ గొంది గ్రామ బ్రిడ్జి వాగును ఆమె నాయకులతో కలసి పరిశీలించారు. ఆసిఫాబాద్ మండలంలోని మాలన్ గొంది గ్రామంలో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు గ్రామ రహదారి బ్రిడ్జి ప్రమాదావశత్తు కూలడంతో మాలన్ గొంది గ్రామ కుటుంబాల ప్రజలకు రాకపోకలు, రైతుల వ్యవసాయ సాగు పనులకు ఇబ్బంది పడుతూన్నారు. ఇటీవలే ఒక కుటుంబానికి చెందిన 52 మేకలు చనిపోవడం జరిగిందన్నా,విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మి బ్రిడ్జి వాగును పరిశీ లించి అధి కారులతో మా ట్లాడి బ్రిడ్జి పనులు వెంటనే మొదలు పెట్టాలని అధికా రులను ఆదేశిషించారు .మాలన్ గొంది గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి ధన్యవాదములు తెలిపా రు. కార్యక్రమం లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకు రాలు సరస్వతి, సింగల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, మాజీ సర్పంచ్ తిరుపతి,మండల అధ్యక్షుడు రవీందర్, మానుకు,లాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం


4







వార్త 3లో


## ఖానాపూర్‌లో ఘనంగా రక్షాబంధన్

అక్క తమ్ముడు అన్నా చెల్లెలు ఒకరికొకరు రక్షగా రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ ప్రతి ఏట జరిగే పండగ నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ లో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా సంకల్ప్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు కల్వకుంట్ల వినయ్ కుమార్ తో పాటు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు రక్షాబంధన్ పిల్లలతో కట్టించారు

# ఎచ్‌ఎంఎస్ యూనియన్ అధ్యక్షురాలిగా కల్వకుంట్ల కవిత...?

## నేడు ఎచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమ్మద్ తో బేటీ

## కోల్ బెల్ట్ జిల్లాల్లో ,సింగరేణిలో రాజకీయంగా పాగా వేయడానికి స్కెచ్

**మంచిర్యాల, 9, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కల్వకుంట్ల కవిత ఈ పేరు తెలియని వారంటూ ఎవరు ఉండకపోవచ్చు. గత కొన్ని నెలలుగా తన పార్టీ బిఆర్ఎస్ తరపున కాకుండా జాగృతి తరఫున ఆమె చేపడుతున్న కార్యక్రమాలు బిఆర్ఎస్ పార్టీలోనే కాదు, తెలంగాణ ప్రాంతంలో రకరకాల చర్చకు దారి తీస్తున్నాయి. లిక్కర్ స్కామ్ లో జైలుకు వెళ్లి బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత ఆమె చేస్తున్న వివిధ రకాల పోరాటాలు అనుకోవాలా... లేక, అధికారం కోసం అనుకోవాలా... లేక ఆత్మగౌరవం కోసం చేస్తున్నదా అనేవి భవిష్యత్తు నిర్వహిస్తుంది. అయితే ఒక్కటి మాత్రం నిజం అనుకుంటే తన టార్గెట్ రాజకీయాల్లో ఉన్నత స్థాయి, ఉన్నత పదవి లోకి చేరుకోవడం. కల్వకుంట్ల కవిత మాజీ సీఎం కేసీఆర్ కూతురు కానే కాకుండా జాగృతి అధ్యక్షురాలుగా పేరు సంపాదించుకుంది. నిజామాబాదులో ఎంపీగా ఓడిపోయిన తర్వాత కొన్నాళ్లు స్తబ్దంగా ఉన్నా కూడా తర్వాత బిఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్సీ సీటును దక్కించుకుంది. ఇదంతా ఒకవైపు అయితే మరోవైపు బొగ్గు గనులు విస్తరించి ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో రాజకీయపరంగా అలాగే సింగరేణిలో తన పట్టు సంపాదించుకోవడానికి ప్రయత్నాలను ప్రారంభించినట్లు కొంతకాలంగా కోల్బెల్టులో ఆమె చేస్తున్న పర్యటనలు ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఒక వెలుగు వెలిగిన టిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ఆమె గౌరవ అధ్యక్షురాలుగా ఇటీవల వరకు కొనసాగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు గౌరవాధ్యక్షురాలుగా ఆమె చెప్పిందే విధంగా సంఘంలో తన పలుకుబడి ఉండేది. బొగ్గు గనులు ఉన్న ఉమ్మడి నాలుగు జిల్లాల్లో సింగరేణి లోనే కాకుండా ఎం.పి, ఎంఎల్ఎ తో ఆమె కేసిఆర్ కు ఉన్నత పలుకు బడి, గౌరవ మర్యాదలు అందుకున్నారు. అయితే టిఆర్ఎస్ పార్టీ మీద, ముఖ్యంగా పరోక్షంగా కేటీఆర్ మీద చేస్తున్న వ్యాఖ్యలతో ఆమెను ఇటీవల తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నుంచి తొలగించి మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఇన్చార్జిగా నియమిస్తూ సంఘం బాధ్యతలను కేటీఆర్ అప్పగించారు. దాంతో చాలెంజ్ గా తీసుకున్న కవిత దాంతో మరింత రగిలిపోతు సింగరేణిలో పాగా వేయడానికి, పూర్వ వైభవాన్ని తీసుకోవాలని సింగరేణిలో ఉన్న మరో కార్మిక సంఘం హిందుస్థాన్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) ప్రధాన కార్యదర్శి తో గత నెల 30న రహస్యంగా బేటీ ని నిర్వహించినట్టు తెలిసింది. నేడు ఆదివారం ఆ సంఘంలో చేరి అధ్యక్ష పదవి చేపట్టఆనికి , రాజకీయంగా కూడా కొనసాగడానికి హెచ్ఎంఎస్ నాయకులతో భేటీ అవుతున్నట్లు సమాచారం. ఒకవేళ అదే జరిగితే సింగరేణి కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కవిత నిర్ణయం మరో సంచలనగా మారుతుంది. ఒకవైపు జాగృతి అధ్యక్షురాలుగా, మరోవైపు సింగరేణి సంస్థలో ఒక సంఘానికి అధ్యక్షురాలుగా ఉంటూ పరోక్షంగా రాజకీయ పావులు కలిడి కోల్ బెల్ట్ లోని నాలుగు జిల్లాల్లో జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మలిచి తన హావా చేపెట్టదానికి ,రాజకీయ ఎన్నికల్లో బరిలోకి దిగడానికి పావులు కలుపుతున్నట్లు స్పష్టమవుతున్నది. బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం నుంచి కల్వకుంట్ల కవితను పక్కకు పట్టడం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్ ) లోనే కాదు సింగరేణి కోల్ బెల్ట్ లో ఈ అంశం సంచలనంగా మారింది. ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్ లోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలు , కరీనగర్ లోని రామగుండము లోని మూడు ఏరియాలు, వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి , ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం , ఇల్లందు, మణుగూరు,సత్తుపల్లి, లాంటి ప్రాంతలలో బొగ్గుగనులు ఉన్నాయి .ప్రస్తుతం 40 వేల మంది కార్మికులు ఉన్నారు .సింగరేణి కార్మికుల , వారి కుటుంబాల ఓట్లు ఈ నాలుగు జిలాల్లో ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం చూపుతున్నాయి. .అలాగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కూడా. తెలంగాణా రాష్ట్రము కోసం అంటూ ఏర్పాటు అయిన టీఆర్ఎస్ పార్టీ ని సింగరేణి కార్మికులు గుండెల్లో పెట్టుకున్నారు. సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. అన్ని రకాల ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ కి, అనుబంధ కార్మిక సంఘం టిబిజికేఎస్ ను గెలిపిస్తు వస్తున్నారు .కవిత పర్యటనలు కార్మికులను ప్రభావితం చేసి ఓట్లు పడేవి .



# ఘనంగా ఆదివాసి పండగ



**సిర్పూర్ టౌన్: ఆగస్టు 9, ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) మండల అధ్యక్షులు గంట గోపాల్ అద్వర్యంలో ప్రపంచ ఆదివాసీ సంఘాల ఐక్యమత్యంతో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బాలిక ఆశ్రమ వసతిగృహం వద్దనున్న కొమురం భీం విగ్రహాన్ని నివాళులు అర్పించిన అనంతరం జెండా ఎగుర వేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించా రు. తుడుండెబ్బ మండల అధ్యక్షుడు గంట గోపాల్ మాట్లాడుతూ! ఆదివాసీల హక్కులు సాధించే వరకు ఇదే విధంగా ప్రతీ ఒక్కరూ ముందుండాలని,ఆ దివాసీలసంస్కృతి ,సంప్రదాయాలు కాపాడాలని కోరారు. ప్రపంచ(ఆదివాసి దినోత్స వం వరల్డ్ ట్రైబల్ డే) ను ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన జరుపుకుంటా రని ఈరోజు ఆదివాసులకు అత్యంత కిలకమని ఈరోజునే ఐక్యరాజ్య సమితి 1994 నుండి జరుపుతుందని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం ప్రపంచంలో ఉన్న ఆదివాసి ప్రజల హక్కులను కాపాడడం మరియు సంస్కృతి సాంప్రదాయాల గురించి అవగాహన కల్పించడం1982 ఆగస్ట్ 9న, ఐక్యరాజ్య సమితి స్థానిక ప్రజల సమస్యలపై షాప్ యొక్క మొదటి సమావేశాన్ని జెనీవాలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రపంచ ఆదివాసి హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు గెడం నాగేష్, గౌరవ అధ్యక్షులు సుర్పం అర్జు, ప్రధాన కార్యదర్శి సీడం వెంకటేష్, ఉపాధ్యక్షు లు కొడితే ముత్తు, ఏర్మ రమేష్, ప్రచారకార్యదర్శి సూర్పం రవి, కోశాధికారి టేకం బిక్షపతి, సంస్కృతిక కార్యదర్శి ఆలం రాజేందర్, సహాయకార్యదర్శి విడుమ భీమ్రావు, రహదారులు సిడం బాలాజీ, టేకం భీమ్రావు, సోషల్ మీడియా కన్వీనర్ కొడిపే వెంకటేష్, యూత్ అధ్యక్షుడు మానేపల్లి సుమన్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, మాడావి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబీమాకు దరఖాస్తుకు చేసుకోండి

**కాసిపేట ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)**

భూభారతి పోర్టల్ లో 05-06-2025 వరకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చి 14.08.1966 నుండి 14.07.2007 మధ్య జన్మించి 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన రైతులు రైతు బీమా పాలసీ సంవత్సరం 2025-26 కు అర్హులు కావున అర్హత కలిగిన రైతులు స్వయంగా వచ్చి రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి అని వ్యవసాయ అధికారులు తెలిపారు రైతు కాక వారి కుటుంబ సభ్యులు వచ్చిన యెడల రైతు బీమా చేయబడదు అని అన్నారు ఇప్పటివరకు రైతుబీమా కలిగి బాండ్ కలిగి ఉండి అందులో పట్టాదారి పేరు గాని, నామిని పేరు గాని, డేట్ అఫ్ బర్త్ తప్పు ఉన్న గాని, పెట్టిన నామిని చనిపోయిన గాని తేది 12.08.2025 రోజు లోపు రైతు వేదికలలో వ్యవసాయ అధికారులను కలిసి స్వయంగా రైతు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

# ఖానాపూర్‌లో ఘనంగా రక్షాబంధన్



ఖానాపూర్ ఆగస్టు 9( ప్రజా జ్యోతి )

అక్క తమ్ముడు అన్నా చెల్లెలు ఒకరికొకరు రక్షగా రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ ప్రతి ఏట జరిగే పండగ నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ లో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా సంకల్ప్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు కల్వకుంట్ల వినయ్ కుమార్ తో పాటు



ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు రక్షాబంధన్ పిల్లలతో కట్టించారు అలాగే ఖానాపూర్ లోని ప్రతి కుటుంబాల్లో అక్క తమ్ముడు అన్న చెల్లెల వరసైన ప్రతి ఒక్కరు చేతికి రక్షకట్టి స్వీట్లు తినిపించి ఆడబిడ్డలకు కట్నాలు చెల్లించిఆశీర్వదించుకున్నారు ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి కావడం వల్ల రాఖీల దుకాణ సముదాయాల తోపాటు బస్సులు కిక్కిరిసి పోగా గ్రామ గ్రామాన ఆలయాల్లో ఆధ్యాత్మిక చింతన ఏర్పడింది ఇదే రోజు గాయత్రి(జంజాల) పౌర్ణమి కావడం వల్ల ఆలయంలో సామూహికంగా కొత్త గాయత్రి లను అర్చకులు వేద పండితులు జంజాలు ధరించే వాళ్లకు సామూహికంగా కార్యక్రమాలు నిర్వహించారు గ్రామాల్లోని ప్రతి ఇళ్లల్లో పండగ వాతావరణంతో పాటు ఆధ్యాత్మిక సందడి నెలకొంది పాఠశాలలతో పాటు గృహాల్లో చిన్నారుల రాఖి సంబరాలతో ఆకట్టుకున్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



నార్నూర్ ఆగస్టు 09 (ప్రజా జ్యోతి )

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి మార్కెట్ వైస్ చైర్మన్ మాజీ తోడుసం నాగరావ్ మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ఆదివాసి తెగలన్నీ ఐక్యంగా ముందుకు సాగి పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మడవి మనకు మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఊర్వేద రూప్ దేవ్ ఆడ శ్రీరామ్ మేస్త్రం మాణిక్యరావు ఆత్రం పరమేశ్వర్ దీపక్ ఏత్మారాం

# అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతిరూపం రాఖీ పండగ





తాండూర్ ఆగస్టు 09( ప్రజా జ్యోతి)

అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతిరూపమైన రాఖీ పండుగను తాండూర్ ఎంఎ ఫామ్ హౌస్ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు గత 20 సంవత్సరాలుగా తాండూర్ గ్రామానికి చెందిన శాలిగామ లక్ష్మి బెల్లంపల్లి కు చెందిన రజిత ప్రతి సంవత్సరం మొహమ్మద్ అయూబ్ కుటుంబ అన్నదమ్ములకు రాఖి కట్టి తమ అన్న చెల్లెల అనుబంధానికి రాఖీ పండగ నిదర్శనం అంటూ వారు ఆరోజు ఆనందంగా గడుపుతారు, అన్న చెల్లెల అనుబంధానికి కులమతాలు అడ్డు కాదనడానికి వీరే నిదర్శనం. . . . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఫ్యామిలీ సభ్యులు మొహమ్మద్ దావూద్, మొహమ్మద్ జక్రియ ,మొహమ్మద్ ఇలియాస్, మహమ్మద్ ఈసా , మొహమ్మద్ సుబూర్ ,మొహమ్మద్ సిద్ధిక్ , శాలిగామా భీమయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు శస్త్రచికిత్స

మంచిర్యాల, 9, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గత కొన్ని రోజులుగా అస్వస్థకు గురై అనారోగ్యంతో బాధపడుతుండగా ఇటీవల హైదరాబాదులోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్చారు. ఎమ్మెల్యేకు అక్కడ శ్రస్త చికిత్స జరిగింది. ఎమ్మెల్యే సతీమణి, మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఎమ్మెల్యే వెంటనే ఉన్నది. కిమ్స్ ఆస్పత్రికి మంత్రి సీతక్క వెళ్లి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను పరామర్శించింది.

# సామూహిక రక్షాబంధన్

బోథ్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)





బోథ్ మండలంలోనిదన్నూర్ బి గ్రామంలో శనివారం పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సామూహిక రక్షాబంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కుల దైవమైన శ్రీ భక్త మార్కండేయ చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం సామూహికంగా పద్మశాలి కుల బాంధవులు అందరూ రాఖీలను కట్టుకున్నారు. ముఖ్యంగా ఈ పండుగ చాలా ప్రత్యేకమైనదని ఐక్యతకు బంధాలకు ప్రాతిక అని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలతో సంఘం మధ్య బంధం బలపడి ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆసాల సదాశివ్ పట్టణ అధ్యక్షుడు సంతోష్ శంకర్ రాజేశ్వర్ నారాయణ ఎర్రన్న శ్రీనివాస్ సురేష్ రమేష్ గంగారాం రాంబత్తుల రాజేశ్వర్ లక్ష్మణ్ కుల బాంధవులు పాల్గొనడం జరిగింది.

# మంచిర్యాల బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో రాఖీ వేడుక

మంచిర్యాల, 9, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):



రాఖీ పండుగ సందర్భంగా ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ మంచిర్యాల ఇన్చార్జ్ రమాదేవి ఆధ్వర్యంలో జైపూర్ పవర్ ప్లాంట్ లో రాఖీ పండుగను జరిపారు. చంచల్ సర్కార్ కంమండంట్ ,లైసనింగ్ ఆఫీసర్ ,ఎఎస్ఐ అనిల్ దివార్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారి సిబ్బందికి అందరికి ఆత్మ, పరమాత్మ ల గురించి తెలియజేశారు. రాఖీ పండుగ ఆద్యాత్మిక రహస్యమును వివరించారు. ఈ సందర్భంగా అందరికి రాఖీలను కడుతూ, జీవన ముక్తి గా ఆద్యత్మికంగా మనస్సును ఆత్మ, పరమాత్మగా భావించాలని తదితర విషయాల గురించి తెలియజేశారు .

# కొమరం భీమ్ విగ్రహానికి నివాళు లర్పించిన ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం

ఖానాపూర్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి )




ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కొమరం భీం చౌరస్తాలో గల విగ్రహానికి ఖానాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం పూలమాలలు వేసి నివాళు లర్పించారు జల్ జంగల్ జమీన్ స్ఫూర్తిగా ఆదివాసుల కోసం పోరాడిన నేత కొమరం భీమ్ అన్నారు ఆయన ఆశయాల పోరుబాటలో నడిచి ఆదివాసీల సమస్యలు తీర్చుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆదివాసులకు ప్రభుత్వాలు అన్ని రకాలుగా స్వేచ్ఛ వాతావరణం కల్పించాలి కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలసంకల రాజేందర్ షారుఖ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**బోథ్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రం లో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజ్ గోండ్ సేవా సమితి రాజ్ గోండ్ ఉద్యోగుల సంఘం గోండ్వానా పంచాయతీ రాయ్ సెంటర్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చౌక్ నుండి కొమురం భీమ్ వరకు ర్యాలీగా వచ్చి కొమురం భీమ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం సాధిఖానా లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ మాట్లాడుతూ . ప్రపంచ శాంతి సంస్థ ఐక్యరాజ్య సమితి ఆదివాసి ప్రజల హక్కులను గుర్తించి జెనీవాలో మొట్టమొదట సమావేశమై ప్రకటన చేయడంతోనే ప్రతి సంవత్సరం ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల ను గుర్తించి అధికారికంగా దినోత్సవాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు.అలాగే తమ హక్కులను సంస్కృతి సాంప్రదాయాలను గుర్తించి కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్ గోండ్ ఉద్యగుల సంఘం డివిజన్ అధ్యక్షులు తొడసం భూమన్న గౌరవ అధ్యక్షులు మండడి సంబు దేవ్ మండడి నాగోరావ్. మాడవి లాలురం రాజ్ గోండ్ సేవా సమితి బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావు మండల అధ్యక్షులు కనక అమృత్ రావు ఆదివాసీ నాయకపోడ్ సంఘం జిల్లా అధ్యక్షులు రామేల్లి భోజన్న ఉపాధ్యక్షలు కుర్మే రాజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డ





గంగారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కదం ప్రశాంత్ ఆత్మ ఛైర్మెన్ గొర్ల రాజు యాదవ్ బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ సర్పంచ్ సంఘం అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి అబుద్ జలై జాకు అక్కిన పల్లి లక్ష్మిన్ సంగెపు శంకర్ మరియు సర్మేడీలు వివిధ గ్రామాల పటేల్లు, దేవరీలు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# భీమారం ఐటిడిఏ ఉద్యాన నర్సరీ లో చెట్ల బహిరంగ వేలం

**ఐటిడిఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి ఖుష్బూ గుప్తా**

**మంచిర్యాల, 9, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



మంచిర్యాల జిల్లా భీమారం లోని ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో ని వివిధ రకాల చెట్లను బహిరంగ వేలం వేస్తున్నట్లు ఐటిడిఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. నర్సరీ ని బలోపేతం చేయటానికి అవసరమైన చర్యలు తీసు కుంటున్నామని దీనిలో భాగంగా మామిడి, సపోటా చెట్ల ను ఒక మీటర్ ఎత్తులో నరికి మళ్ళీ అంట్లు కట్టనున్నామని తెలిపారు. మామిడి, సపోటా చెట్ల తో పాటు వెదురు, సరుగుడు, దుర్సినం, అశోక, తుమ్మ, ఆయిల్ పామ్, వేప, చింత, నేరేడు, ఉసిరి మొదలైన చెట్లు ఉన్నాయని, వీటిని నరికి మొద్దులను తీస్కొని పోవటా నికి ఆగష్టు 13 నాడు భీమారం ఉద్యాన నర్సరీ లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నా మని ,ఆసక్తి గల రైతులు, వ్యాపారస్తులు, వ్యక్తులు ఈనెల 13 న వెనక్కి తిరిగి చెల్లింపని 3,000 దారావత్తు కట్టి వేలం లో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు భీమారం ఉద్యాన నర్సరీ సాంకేతిక అధికారి బి.రాజేంద్ర ప్రసాద్ ని (97033 33111) సంప్రదించాలన్నారు. .

# వైభవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## కొమరం భీం విగ్రహాలకు ఘన నివాళులు అర్పించిన ఆదివాసి నాయకులు

**కాసిపేట ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)**

ఏజెన్సీ ప్రాంతాల్లోని గూడేలు, , మారుమూల పల్లెల్లోను ప్రపంచ ఆదివాసీ దినోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. శనివారం అడవిబిడ్డలు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ తీసి. ఆదివాసీ జెండాలు ఆవిష్కరించారు. కుమ్రం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాలీకోమ్ వాయిస్తూ, డప్పు చప్పుళ్ల మధ్య స్త్రీ, పురుషులు సంప్రదాయల తో వారి వారి గ్రామాలలో జెండా ఎగురవేశారు అనంతరం వారు ర్యాలీ నిర్వహించి మండల కేంద్రానికి చేరుకొని మండల కేంద్రం లోని రెవెన్యూ కార్యాలయం ఆవరణలో జెండా ఎగరవేశారు జై ఆదివాసీ.. జై జై ఆదివాసీ నినాదాలతో హెూరెత్తించారు. ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గిరిజనులు నిర్వహించారు. ఆదివాసీల హక్కుల సాధనకు పోరాటాలే మార్గమని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు తరలి వెళ్లారు.






# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు..

## - రాజేందర్, ఎస్సై కోటపల్లి



**ప్రజాజ్యోతి ఆగష్టు 09(చెన్నూరు)**

అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కోటపల్లి ఎస్సై రాజేందర్ హెచ్చరించారు. శనివారం రోజున కోటపల్లి మండలం అర్జునగుట్ట సమీపంలోని ప్రాణహిత నది నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సిబ్బందితో కలిసి ఆయన పట్టుకుని, డ్రైవర్లు అట్టెల వెంకటేష్, గగ్గురి జగన్, ట్రాక్టర్ ఓనర్లు గోనె సత్యనారాయణ, మాణిశెట్టి ప్రశాంత్ లపై కేసు నమోదు చేసి రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడేవారెంత వారైనా ఉపేక్షించబోమని, అలాంటి చర్యలకు పాల్పడాలనే ఉద్దేశ్యం ఉన్నా కూడా మానుకోవాలని ఎస్సై రాజేందర్ సూచించారు.

# ఆదివాసి హక్కులను కాలరాస్తే ఊరుకోం

**- అడవిపై ఆధారపడి బ్రతికే ఆదివాసీలకు జీవన హక్కులు కల్పించాలి**

**- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం**

**ప్రజాజ్యోతి ఆగస్టు 9(చెన్నూరు)**

అడవిపై ఆధారపడి జీవించే ఆదివాసీల హక్కులను కాలరాసే కుట్ర చేస్తే ఊరుకోబోమని తెలంగాణా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం హెచ్చరించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోటపల్లి మండలం ఆల్గామ గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంఘం సీనియర్ నాయకులు మడే వెంకటస్వామి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి చట్టాలను కాలరాస్తూ అడవిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులను తల్లి నుండి బిడ్డను వేరు చేసినట్టుగా ఆదివాసులను అడవి నుండి దూరం చేస్తున్నారని, తరతరాలుగా పట్టుపురుగులను పెంచుతూ వాటిపై వచ్చే కొద్దిపాటి ఆదాయంతో జీవనాన్ని సాగిస్తున్న అలాంటి వారిని అటవీ శాఖ అధికారులు కర్కశంగా వ్యవహరిస్తూ వారు వేసిన పట్టుపురుగులను చంపి వేయడం, మరియు ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేసి ఫారెస్ట్ ఆఫీసులలో బంధించడం చేస్తున్నారని, ఆదివాసులకు అటవీ హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ఆ యొక్క వ్యవసాయ భూముల పైన అటవీ శాఖ అధికారులు పెత్తనం చెలాయిస్తూ ఆంక్షలు విధించి వ్యవసాయాన్ని ఆటంకపరుస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేసారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసి రైతులకు క్రాఫ్ లోన్ ఇవ్వకపోవడం మూలంగా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తెచ్చి వ్యవసాయాలు చేసి అప్పులు కట్టలేక పేదరికంలోకి కూరుకుపోతున్నారని, పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసి రైతులు క్రాఫ్ లోన్ ఇవ్వాలని ప్రభుత్వానికి మరియు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడే వెంకటస్వామి,చాకటి శేఖర్, కుమురం సమ్మయ్య, ఏనుక రమేష్, మాజీ సర్పంచ్ కుమ్మరి సంతోష్, తలండి ముత్తయ్య, తలండి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# లోపల గదిలో ఉన్నవి బ్రాండ్ అంటూ.. సద్దిగిన్నె లిచ్చి ఘరానా మోసాలు..

**అమ్మో పత్తి మొక్కలు..ఇలా ఉన్నాయేంటి పత్తి విత్తనాలు**

**పాడై పోయిన ఆకారంలో పత్తి మొక్కలు రైతుల గాభరా**

**ఈవిధంగా పత్తి మొక్కలు ఏ సంవత్సరం కాలేవు ఈ సంవత్సరం కొత్తగా అయ్యాయి: రైతులు**

**గడ్డి మందు,ఇతర మందులే లోపమై ఉంటుంది అంటూ ఫెర్టిలైజర్ షాపుల యజమానులు కవరింగ్**

**నకిలీ విత్తనాలలోపమే ఈ ఆకరపు పత్తి చెట్లు మొలకెత్తాయని: రైతులు**


**చెడిపోయి పనికిరాని మాదిరిగా పత్తి చెట్లు రైతుల గుండెల్లో గుబులు**

**ఆసిఫాబాద్: ఆగస్టు 09 (ప్రజాజ్యోతి)**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కొన్ని వాంకిడి, ఇతర మండలాల్లో పత్తి పంటలో నకిలీ విత్తనాలు విత్తుకుని మొలకెత్తిన అనంతరం వాటి ఆకారం మంచి పత్తి చెట్లలా కాకుండా విచిత్రంగా చెడిపోయిన ఆకులు ముడతలుగా,వివిధ రకాల ఆకారాలతో చెట్లు ఎదగకుండా ఉండిపోవడంతో జిల్లాలోని మండలాల్లో ఈ సమస్య రైతులని తెగ ఇబ్బంది పెడుతోంది.రైతన్నలు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి, పంట నష్టంతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. నకిలీ పత్తి విత్తనాల వల్ల ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నమని బాధిత రైతన్నలు చెబుతున్నారు. నకిలీ విత్తనాలు మొలకెత్తిన, మొక్కలు సరిగా పెరగవు,దిగుబడి అనుకూలంగా రాదని తక్కువగా ఉంటుందని రైతులు తెలిపారు. అత్యంత నకిలీ విత్తనాల వల్ల పంట దెబ్బతింటుందన్నారు. దీని వలన రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన చెందుతున్నారు. పంట నష్టం వలన, రైతులు విత్తనాల కోసం పెట్టిన డబ్బు, ఎరువుల ఖర్చు,చేసిన కష్టమంతా, శ్రమ వృధా అవుతుందని అంటున్నారు. నకిలీ విత్తనాలు నాణ్యత లేనివి, ఇవి సరిగా మొలకెత్తవు, పంటకు పనికిరావని రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు కొనుగోలు చేసేప్పుడు ఏమి చెప్పరని తనిఖీలు నామమాత్రంగా చేసి చేతులు దులుపుకొన్నారని ఆరోపించారు.

## అందమైన ప్యాకెట్లలో నకిలీ విత్తనాలను నింపి రైతులకు

కలర్ ఫుల్ అందమైన ప్యాకెట్లతో నకిలీ విత్తనాలను నింపి వాటికి తగిన పేరొందిన బ్రాండ్ పేర్లను పెడుతూ. ప్యాకింగ్ చేసి ఇస్తున్నారని రైతులు భావిస్తున్నారు. విత్తనాలు కొనుగోలు చేసేప్పుడు ఫెర్టిలైజర్ షాపుల యజమానులు సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్స్ క్రియేట్ చేసి ఒకరైతు కొన్న ప్యాకెట్లను రైతుని అక్కడే నిలబెట్టి ఫోటో తీసి క్రియేట్ చేసిన వాట్సాప్ గ్రూప్స్ లలో ఈ రైతు ఈ ప్యాకెట్లను కొనుగోలు చేశాడు. పత్తి బాగా దిగుబడి



వస్తుందని. పోస్ట్ చేస్తారు. ఆ ఫోటో పోస్ట్ చూసి మరో రైతు వచ్చి అవే ప్యాకెట్లను అడిగితే వాటికి డిమాండ్ పెంచుతూ అధిక ధరను పెంచి పబ్లిసిటీ,ప్రమోషన్ చేస్తారు.ఈ విత్తనాలు ఇంతకు ముందే ఓ రైతు తీసుకెళ్లాడు. చాలా బ్రాండ్ దిగుబడి ఫుల్ అంటూ మాటలు చెప్పి అధిక ధరలు పెంచి వ్యాపారం చేసినట్లు రైతన్నలు ఆరోపిస్తున్నారు. ఇలా ఫెర్టిలైజర్ షాపుకి ఎవరచ్చిన రైతుల ఫోన్ నంబర్లు తీసుకుని వాట్సాప్ నంబర్ ని క్రియేట్ చేసిన గ్రూప్ లలో యాడ్ చేస్తారు. ఈ మధ్యకాలంలో వాట్సాప్ తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు సుమా.

## ఒరిజినల్ పత్తి విత్తనాలు

ఒరిజినల్ పత్తి విత్తనాలు ఎదురుగుండా షాపుల్లోకీ రాగానే రైతులకు అవి కనబడకుండా లోపల



మరొక్క గదిలో ఉంచుతారు.రైతులు అడిగిన ప్యాకెట్లు లోపల ఉంటాయి. కాబట్టి అధిక ధర అవి లేవు అంటారు. ఎదురుగా ఉన్న ప్యాకెట్లు తీసుకెళ్లండి అంటే రైతులు అవి ఎప్పుడు మేము పెట్టి లేమని చెబుతారు.సరే మీరు అడిగిన ప్యాకెట్లు ఈసారి బాగా షాటేజ్ తో వచ్చాయి. అంటూ ఇవి కేవలం మావద్దే మా ఒక్కరి షాప్ లోనే లభిస్తాయి.





అంటూ అధిక ధరలతో రైతులకు ప్యాకెట్లు ఇస్తారు. అందులోనే నకిలీ విత్తనాల ప్యాకెట్లు ఉన్న ఎవరు ఏమి చేయలేని పరిస్థితి. అదే పేరు అదే ప్యాకెట్, కలరు అన్ని ఒకేలా ఉంటాయి. కానీ ఇలా మొలకెత్తిన తర్వాత ఈ ఆకారంలో మొలకెత్తిన తర్వాతే అవి నాణ్యమైన పత్తి విత్తనాలు కావని తెలిసేది. ఈ నకిలీ విత్తనాలు రైతులకు ఇస్తూ రైతులను కొందరు వ్యాపారులు నట్టేట ముంచుతున్నట్లు తెలుస్తోంది. వెలుగులోకి సంఘటనలు వస్తున్నాయి. ఈ విత్తనాలు వేస్తే ఏపుగా పెరగడం తప్ప పత్తి దిగుబడి రాక రైతు నష్టపోయిన సందర్భాలున్నాయి. నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అంటగడుతూ మోసం చేస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం.

## జిల్లాలో నకిలీ విత్తనాల కంపుని తరిమేదేలా

జిల్లాలో నకిలీ విత్తనాల కంపుని తరిమికొట్టాలని జిల్లా రైతులు కోరుతున్నారు.అడపాదడపా అధికారులు తనిఖీలు చేసి పట్టుబట్టి ఉక్కుపాదం మోపి కేసులు నమోదు చేసిన.ఆగని నకిలీ మచ్చ. ప్రతి ఏటా నకికి విత్తనాలతో నష్టపోతున్నామంటున్నారు రైతులు. నకిలిగా మొలకెత్తిన పత్తి చెట్లను బాగుచేయడానికి అనేక రకాల మందులు కొడుతున్నామని, దీంతో పెట్టుబడులు బారమై దిగుబడులు బారమై రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అవుతున్నాయి.రైతన్నల కుటుంబాలు అంటున్నాయి.

## ప్రమోషన్ డెమో.. పేరుతో రైతులకు సద్దిగిన్నెతో ఘరానా మోసం

విత్తనాలు మొలకెత్తాయి. కొందరు రైతులు నిరంతరం ప్రాణాలు కోల్పోయిన కఠిన తరణమై పంటలు బాగుండాలని పొలాలకే అంకితం అవుతారు.కంటికి రెప్పలా మొలకెత్తిన పత్తి చెట్లకు చిన్నపాటి లోపాలు లేకుండా పెంచుతూ వస్తారు.అనేకంగా ఖర్చులు పెడుతూ.. మందులు కొడతారు.పంటలు పుష్కలంగా ఉన్నాయని ఇలా వచ్చాకా. కొంతమంది రైతులను దళారులు మభ్యపెట్టి, మాయమాటలు చెప్పి డెమో అంటూ ఒక గిఫ్ట్ ఫ్రీ పెడతారు. అది చాయ్ తాగే కప్పు కావొచ్చు మరేదైనా అవ్వొచ్చు.. సద్ది గిన్నెలు కావొచ్చు. ఒక పేరుని పెట్టుకుని లోపాలు లేకుండా ఇతర రైతులను ఆకర్షించే విదంగా ఉన్న పత్తి పొలాల్లో పోయి.అప్పుడే కాయల పూతలతో ఉన్న పంటలకు ఏరికోరి గుర్తిస్తారు.. ఆ రైతు అదే విత్తనాలు పెట్టినట్టు చెప్పమని ఫ్లెక్సీలతో ఆ లోపాలు లేని పత్తి పొలంలో డెమో నిర్వహిస్తారు.

ఈ డెమో కు వచ్చిన వారికి గిఫ్ట్స్, కార భుంది, ఇతర తినేవి పెడతారు. వీలైతే ఆటో డ్రైవర్లకు గిరాకీ ఇస్తామంటూ,బోలేరాలను విలేజ్ రైతులను ఎక్కువ మందిని పట్టుకుని రండి జస్ట్ ఫోటో అంటూ మీకు సద్ది గిన్నె, గిరాకీ ఇస్తామంటారు. వారిని ఆటోలు,ఇతర ప్రైవేటు వాహనాలు, కార్లలో పలు ప్రాంతాలకు తీసుకువెళ్లి ఫోటోలు దించుతారు. అక్కడి నుంచి ఆ విత్తనాలు వాళ్ళు ప్రమోట్ చేసిన దానికి రైతులే డెమో ఇచ్చినట్లు సృష్టింస్తారు. ఇలా చేస్తారని రైతులు ఆరోపించారు. ఇలా పత్తి విత్తనాలను బాగా మొలకెత్తి కాయలు భారీగా కాసాయని చెప్పండని గ్రామ గ్రామానా రైతులకు చేరవేయాలని చేస్తారని కూడా తెలుస్తోంది. అమాయకులైన రైతులకు డెమో లు, అవి మంచి విత్తనాలా? నకిలీ విత్తనాలా? తెలియక అందరిని నమ్ముతారు.అదే వారికి యమా పాశము అవుతుంది. మెడకు. గ్రామాలకు తీసుకువస్తున్నారు. ఈ రైతుల ద్వారానే ఇతర రైతులకు నకిలీ పత్తి విత్తనాలను అందిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.రైతులు తమను తాము మొత్తానికి మోసం చేస్తూ మోసపోతున్నారు.అనేది తెలుస్తుంది. ప్రస్తుతం వాంకిడి మండలంలోని సరండి గ్రామంలో కొందరి రైతుల పంటలు ప్రజాజ్యోతి పత్రికకు లభించాయి.త్వరలో ప్రత్యేక కథనంలో మరిన్ని ఘరానా మోసాలు వెలుగులోకి రావాల్సి ఉంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## రైతులకు అవగాహన సూచనలు కల్పించాలి

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులకు అవగాహన సూచనలు కల్పించాలి,నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని జాతీయ మానవ హక్కుల కమిటి జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కోరారు.ఈవిధంగా వాంకిడి మండలంలోని సరండి గ్రామంలో కొందరి రైతుల పత్తి పంట మొక్కలు చెడిపోయిన ఆకారంలో ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నాం



న్నారు. అనేక మందులకు డబ్బులు పెట్టి పెట్టుబడులు ఎక్కువై రాబడి తక్కువై మంచి ప్రాధాన్యత పంట ఆకారంలోకి రావడానికి రైతులు ప్రయత్నంలోనే ఆవిరి అవుతున్నారని నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎవరు మాటలు నమ్మొద్దని ఏటా పెట్టె ప్యాకెట్లను నమ్మకమైన రశీదు ఫెర్టిలైజర్ షాపుల్లో అధికారుల ఆధీనంలో తీసుకోవాలని కోరారు. ఇకనైనా మండల వ్యవసాయాధికారులు ఇలాంటి ఘటనలపై కాస్తా దృష్టి సారించాలని రైతుల కుటుంబాలను బతికించాలన్నారు.గ్రామాల్లో ఏర్పాటు చేసి సమావేశాల్లో వ్యవసాయాధికారులు నకలీ విత్తనాల పట్ల తీసుకునే జాగ్రత్తల గురించి రైతులకు అడపాదడపా అయిన అవగాహనలు కల్పించాలని తెలిపారు.

# నా వ్యాఖ్యలు వెనక్కు తీసుకోను

## ఫోన్ ట్యాపింగ్‌లో

## తండ్రీకొడుకుల హస్తం

## కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్,**

ఎప్పటికైనా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుపాలు కావల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ నేతలందరి ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. సొంత పార్టీ నేతలపై కేసీఆర్‌కు నమ్మకం లేదన్నారు. తాను నోటీసులు ఇచ్చుకుంటూ పోతే.. తండ్రీ కొడుకులు ఇద్దరూ జీవితాంతం జైల్లోనే ఉంటారంటూ మండిపడ్డారు. మావోయిస్టు సానుభూతిపరులమంటూ తన పేరును, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును పోలీసుల లిస్టులో చేర్చారని చెప్పారు. శనివారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ నేతలకు సిగ్గుంటే పార్టీ నుంచి బయటకు రావాలన్నారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ ఎందుకు జరపడం లేదు?. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఇస్తే కొల్లిక్కి వస్తుందని పేర్కొన్నారు. రాధాకిషన్ వాంగ్మూలంలో కేసీఆర్ పేరు ఉందని, కానీ విచారణ కోసం కేసీఆర్‌ను ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. నేను కూడా కుటుంబ సభ్యులపై ప్రమాణం చేస్తా. ఏ గుడికి రమ్మంటారో టైమ్, డేట్ చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ లీగల్ నోటీసులకు నేను భయపడను' అని అన్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ చేసిన ఆరోపణలను కేటీఆర్ ఖండించారు. తాజాగా, బండి సంజయ్‌కి లీగల్ నోటీసు పంపించారు. రాబోయే 48 గంటల్లో తనపై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రికి కనీస సాధారణ జ్ఞానం కూడా లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ నిర్లక్ష్యపు ప్రకటనలు హద్దులు దాటాయన్నారు.

# బహుశా రాజకీయాలకు శాశ్వతంగా దూరంగా ఉంటా

## మాజీ మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్,**

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మల్లారెడ్డి తన రాజకీయ జీవితంపై సంచలన కామెంట్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. తాను రాజకీయంగా బీజేపీ వైపా, తెలుగుదేశం వైపా, బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని... తాను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు మల్లారెడ్డి. తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు. తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు.

# కలవర పెడుతున్న పాఠశాలల ఉపాధ్యాయుల ప్రవర్తన

## అదిలాబాద్ జిల్లాలో

## విద్యాసంస్థలలో

## అసభ్య ప్రవర్తన

## సంఘటనలపై చర్యలు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## ఉపాధ్యాయులకు సూచనలు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 9, (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలలో ఉపా ధ్యాయులు వ్యవహరిస్తున్న తీరు కలకలం రేపుతుంది. వి ద్యార్థినీల పట్ల ఉపాధ్యాయు లు వ్యవహరిస్తున్న తీరు అటు తల్లిదండ్రులను ఇటు అధికారు లను ఆందోళనకు గురిచేస్తుం ది. జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో రెండు సంఘటనలు చోటు చేసుకు న్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పందించా రు. విద్యార్థి నీల పట్ల అసభ్యం గా ప్రవర్తించిన ఉపాధ్యాయు లపై చర్యలకు ఆదేశిస్తూనే ప్ర స్తుతం పాఠశాలల్లో ఉపాధ్యా యులు అవలంబిస్తున్న తీరు పట్ల జిల్లా కలెక్టర్ రాజర్షి షా తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ పలు సూచనలు జారీ చేశారు. అదిలాబాద్ జిల్లాలో రెండు వి ద్యాసంస్థలలో చోటు చేసుకు న్న బాలికలపై అసభ్య ప్రవర్తన లకు సంబంధించి జిల్లా పాలన యంత్రాంగం తక్షణ చర్యలు తీ సుకుంది.తాంసి మండల కేంద్ర ములోని జెడ్పీ హైస్కూల్ లో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థు ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ట్లు సమాచారం అందిన నేప థ్యంలో అతని పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. అది లాబాద్ స్పోర్ట్స్ స్కూల్ లోని ఒక కోచ్ విద్యార్థిని పై అసభ్యం గా ప్రవర్తించాడని బాధిత వి ద్యార్థి తల్లి ఫిర్యాదు చేసింది. విచారణ అనంతరం, ఆ కోచ్‌పై కూడా పోక్సో చట్టం ప్రకారం కే సు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ దాఖలైంది.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి ) స్పోర్ట్స్ స్కూల్ ఘటన పై విచారణ జరిపి టెర్మి నేట్ చేయాల్సింది గా ఆదేశా లు జారీ చేశారు. తాంసి పా ఠ శాల ఉపాధ్యాడిపై శాఖ పర మైన చర్యలు చేపట్టాలని ఆ దేశాలు జారీ చేసింది.



### తీసుకున్న చర్యలు

తాంసి హై స్కూల్ ఉపాధ్యా యుడిని తాత్కాలికంగా స స్పెండ్ చేశారు.స్పోర్ట్స్ స్కూల్ కోచ్‌ను ఉద్యోగం నుండి తొల గించారు.ఉపాధ్యాయులు పాటించ వ లసిన ప్రవర్తనా నియమాలు (పోక్సో చట్టం ప్రకారం)

### వృత్తిపరమైన హద్దులు:

అవసరం లేని శారీరక స్పర్శ చేయరాదు.వ్యక్తిగత సమా చారం పంచు కోవద్దు (ఫోన్ నంబర్, సోషల్ మీడియా లింకులు).

### పారదర్శక వ్యవహారం:

పిల్లలతో ఒంటరిగా మూసి వే సిన గదిలో ఉండకూడదు.పాఠశాల ఆమోదించిన క మ్యూనికేషన్ మార్గాలకే పరి మితంగా ఉండాలి.

### గౌరవప్రదమైన భాష:

అసభ్య వ్యాఖ్యలు, లైంగిక జో కులు, హావభావాలు వాడ రా దు.దుస్తులు, శరీరం గురించి వ్యాఖ్యానిం చరాదు.

### లింగసామ్య ప్రవర్తన:

విద్యార్థుల వ్యక్తిగత, సాం స్కృ తిక పరిమితులకు గౌరవం ఇ వ్వాలి.

### సురక్షిత ఫిర్యాదు వాతావరణం:

విద్యార్థులు భయపడకుండా ఫిర్యాదు చేయగల వాతావరణం కల్పించాలి.అన్ని ఫిర్యాదు లను నిష్పక్షపాతంగా పరిశీ లించి, అవసరమైతే పోక్సో క మిటీకి నివేదించాలి.

### పాఠశాల వెలుపల జాగ్రత్తలు:

విద్యార్థుల ఫోటోలు/వీడియో లు వ్యక్తిగత మొబైల్ లో భద్ర పరచరాదు.

### అవగాహన.. శిక్షణ:

ఉపాధ్యాయులు తప్పనిసరిగా పోక్సో చట్టంపై శిక్షణ పొందా లి.ఫిర్యాదు చేయకపోవడం కూడా చట్టరీత్యా శిక్షార్హం కావ చ్చు నని కలెక్టర్ తెలిపారు.